జగ్జీవన్‌రామ్ జీవితం అందరికీ ఆదర్శం

కలెక్టర్ హేమంత్ సహదేవరావు

6లో




మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
గురువారం | 6 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 7


# ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో

# బీజేపీ కుట్ర

- పరీక్షల లీకేజీలో బిజెపి పెద్దల పాత్ర
- బండి సంజయ్ సూచనతోనే ప్రశ్నా పత్రాల లీకేజీ : బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 5 (మనం న్యూస్): తొమ్మిదిన్నరేళ్లుగా ప్రశాంతంగా ఉన్న తెలంగాణ లో అల్లర్లు రేపేందుకు భారతీయ జనతా పార్టీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనేక పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించిందని, బిజెపి నాయకులు, కార్యకర్తల ప్రమేయంతోనే ప్రస్తుతం పరీక్షా పత్రాలు లీకేజికి గురవుతున్నాయన్నారు. కరీంనగర్‌లోని ఆయన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గంగుల మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో బిజెపి పెద్దల పాత్ర ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికార దాహంతో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో చిచ్చుపెట్టి, రాష్టంలో అలజడి సృష్టించి సిఎం కెసిఆర్‌ను అప్రతిష్ట పాలు చేయడానికి బిజెపి నేతలు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. అధికారం కోసం బండి సంజయ్ చేస్తున్న ప్రయత్నాలే రాష్ట్రంలో తాజా అలజడికి కారణమన్నారు. బాధ్యతాయుతమైన ఎంపీ పదవిలో ఉండి చట్టాన్ని గౌరవించని వ్యక్తి బండి సంజయ్ అని, తనకు వచ్చిన ప్రశ్నాపత్రంపై మొదట పోలీసులకు సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. బిజెపికి సంబంధించిన గ్రూపులు, సోషల్ మీడియాలో వేగంగా వైరల్ చేయడం వెనుక ఆ పార్టీ కుట్ర స్పష్టంగా బైటపడుతుందన్నారు. లీక్ కాకుండా బయటకొచ్చిన పేపర్ని లీకేజీ అంటూ వైరల్ చేయడం కుటిల

మిగతా 7లో..

బండి అరెస్టుపై భగ్గుమన్న

## కమలనాథులు

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు
- కెసిఆర్ దిష్టిబొమ్మల దగ్ధం.. ధర్నాలు

7లో





## జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 5 (మనం న్యూస్): భారతదేశ ఆణిముత్యం, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. బుధవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ని పురస్కరించుకొని మంచిర్యాల చౌరస్తా వద్దనున్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసిన మంత్రి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కమలాకర్ మాట్లాడుతూ జాతి గర్వించదగ్గ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయులు పుట్టిన మాసం ఏప్రిల్ మాసమన్నారు. దేశపురోగతి, ఔన్నత్యం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి జగ్జీవన్ రామ్ అని, ఆయన కేవలం దళితులకు

మిగతా 2లో..

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రాయ్ జయంతి వేడుకలు



మెట్‌పల్లి, ఏప్రిల్ 05(మనం న్యూస్) : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం మాజి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ భారత ఉపప్రధానిగా ఉండి ఎన్నో సేవలందించారని అన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న ఆయన జయంతి వేడుకలను జరుపుకోవడం దేశానికే గర్వకారణమన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బోయినపెల్లి చంద్రశేఖర్ రావు, కమీషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి..



మాత్రమే నాయకులుగా భావించరాదని భారతదేశపు అణిముత్యమన్నారు. దళిత వర్గాల ఆశాజ్యోతిగా, సమతావాదిగా పేరొందిన జగ్జీవన్ రామ్ మహోన్నతమైన వ్యక్తి అని ఆయన దళిత జాతి కోసం మాత్రమే పోరాడే లేదని బడుగు,బలహీన వర్గాల కోసం, దేశ పురోగతి ఔన్నత్యం కోసం పోరాడారని అన్నారు. సమాజంలోని అసమానతలను తొలగిస్తూ ప్రతి ఒక్కరూ సమానమే అని పోరాడిన గొప్ప మహనీయులన్నారు. మహనీయులు కన్న కలలు, ఆశయాలు చరిత్ర ఉన్నంతవరకు కొనసాగాలన్నారు. యువత మహానుభావుల జయంతి వేడుకల్లో భాగస్వాములు కావాలని మంత్రి పేర్కొన్నారు. మహనీయుల ఆశయాల సాధనతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపాలని, అట్టడుగు నిరుపేదల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని దృఢ సంకల్పంతో దళిత బంధు అనే బృహత్తర మైన పథకం ప్రవేశపెట్టారన్నారు. వెనుకబడిన తరగతుల్లోని ముదిరాజ్ గంగపుత్రులకు ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్న విధంగానే అంబేద్కర్ కన్న కలలు సాకారం చేసేందుకు దళిత బంధు పథకం ద్వారా నేరుగా దళిత లబ్ధిదారుల ఖాతాల్లో 10 లక్షల రూపాయలు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో దళితుల పట్ల వివక్ష చూపెడుతున్నారని, ఆ సంస్కృతిని ఉత్తరప్రదేశ్ కే పరిమితం చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి అద్భుతమైన విద్య, కడుపునిండా భోజనం పెట్టె స్థాయిలో తెలంగాణ ఉందన్నారు. అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దళిత వర్గాలకే కాదు యావత్ దేశానికి జాతీయ నేత అని, అందరికి సామజిక సమానత్వం,సమాన అధికారాలు రావాలని పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. రాబోయే తరాలకు మహనీయుల జీవిత చరిత్ర ను తెలియ జేయాలనే ఉద్దేశ్యం తో రాష్ట్రంలో పెద్ద స్థాయి లో వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ నడిచిన బాట, అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలను గుర్తు చేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్పవ్యక్తి అని వారి సిద్ధాంతాలు, విలువలు అనుసరణీయమన్నారు. తనదైన శైలిలో బడుగు వర్గాలు, దళితుల అభివృద్ధికి ఎంతో కృషి చేసారన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో మంత్రి పదవులు సమర్థవంతంగా నిర్వహించారన్నారు. దేశం లో హరిత విప్లవం విజయవంతం చేయడం లో వ్యవసాయ మంత్రి గా కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర మేయర్ వై. సునీల్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్, ట్రైనీ కలెక్టర్ నవీన్ నికొలస్, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు,

## బిజెపి, బిఆర్ఎస్‌లు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి

**- గంగుల, బండి చీకటి ఒప్పందంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు**

**కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి**




కరీంనగర్, ఏప్రిల్ 5 (మనం న్యూస్): కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉండి భాధ్యతతో వ్యవహరించాల్సిన బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ప్రశ్న పత్రాల లీకేజికి కారణం మీరంటే మీరని లక్షలాది తల్లిదండ్రుల, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ధ్వజమెత్తారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణను మరో బీహార్ చేయాలని బిజెపి చూస్తుందని కమలాకర్ పేర్కొనడం విడ్డూరంగా ఉందని, బిజెపి బీహార్ చేయాలని చూస్తే బిఆర్ఎస్ నాయకులు గాడిదల పళ్ళు తోముతున్నారా అని ప్రశ్నించారు. బండి సంజయ్ ప్రతి సారి అరెస్టు డ్రామా కరీంనగర్ కేంద్రంగా నడిపించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గంగుల, బండి చీకటి ఒప్పందంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వీరిద్దరినీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రశ్న పత్రాలు లీకవడం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం అయితే, లీకైన పేపర్ బండికి చేరడం, బండి బాధ్యత మరచి అరెస్టు డ్రామా రక్తి కట్టించడం ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మడుపు మోహన్, శ్రవణ్ నాయక్, లింగంపల్లి బాబు, పోరండ్ల రమేష్, కంకణాల అనిల్ కుమార్, ముక్క భాస్కర్,దన్న సింగ్, షబానా మహమ్మద్, హనీఫ్, మామిడి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ బిజెపి ఆందోళన



జమ్మికుంట, ఏప్రిల్ 5 (మనం న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ఎర్రబెల్లి సంపత్ రావు, నాయకులు పల్లపు రవి, దొంతుల రాజకుమార్, మోతే స్వామి, ఇటికల సరూప, ఠాగూర్ రాకేష్, మోడా రాజు, కైలాస కోటి గణేష్, శనిగరపు రవి, బురుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుప రాణి, ఇల్లందుల శ్రీనివాస్, అ రామస్వామి, ఎండి రజియా, దేవులపల్లి నవీన్, మారపెల్లి అన్నపూర్ణ, ఉడుగుల మహేందర్, గుర్రపు పరుశురాం, నాగపురి విజయ్, ముకుంద సుధాకర్, అప్పల రవీందర్, వెంకటేష్, కేశ స్వరూప, రాజు తదితరులు పాల్గొన్నారు

## కొలిమికుంటలో ఘనంగా జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు



చొప్పదండి, ఏప్రిల్ 5 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామపంచాయితీ ఆవరణలో బుధవారం జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాల్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, ఎస్వీజెసి కళాశాల డైరెక్టర్ సింహాచలం హరికష్ణలు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చొక్కల్ల కనకయ్య, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ తాల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వార్డ్ సభ్యులు సత్తు తిరుపతి, పాక్స్ డైరెక్టర్ సత్తు నర్సయ్య, నాయకులు పోగుల రమేష్, మాచెర్ల రమేష్, చీకట్ల నర్సయ్య, కిమిరిషెట్టి మనోహర్, అంగన్వాడీ టీచర్స్ మల్లీశ్వరి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



చిగురుమామిడి, ఏప్రిల్ 5 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఆయన ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం సతీష్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిష్కృతమైందని గుర్తు చేశారు. ప్రపంచ మేధావైన అంబేద్కర్ పేరును పార్లమెంటు భవనానికి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నిర్మించుకోవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, ఎంపిడివో ఎం.నరసయ్య, సర్పంచ్ జక్కుల రవి, ఎంపిటిసి సభ్యులు ఏలేటి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి, రైతు సమన్వయ జిల్లా బాధ్యులు సాంబారు కొమురయ్య, రైతు సమన్వయ బాధ్యులు పెనుకుల తిరుపతి, కర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో... ఘనంగా జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు



కొత్తపల్లి, ఏప్రిల్ 5 (మనం న్యూస్): బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బిజెపి ఎస్సీ మోర్చా అధ్వర్యంలో బుధవారం కొత్తపల్లి మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిజెపి ఎస్.సి మోర్చా కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి మేరుగు పర్శరాం మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని జగ్జీవన్‌రాం పేదవారికి రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని పథకాన్ని ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా పేద ప్రజలందరినీ ఆకలి తీర్చిన మహాను భావుడని కొనియాడారు. జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన కోసం దళిత సామాజిక వర్గం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి ఎర్రోళ్ల ప్రశాంత్, ఓబిసి మోర్చా వెస్ట్ జోన్ ఇంచార్జి చంద్రగిరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కమిషనరేట్ కేంద్రంలో.. ఘనంగా జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు




కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 5 (మనం న్యూస్): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి ఉప ప్రధాని బాబూ బగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ క మిషనర్ ఎల్. సుబ్బరాయుడుతోపాటు జిల్లాలోని పోలీసు అధికారులు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సిపి మాట్లాడుతూ దేశ ఉప ప్రధాని హోదాలో రక్షణ, వ్యవసాయశాఖలను నిర్వహించిన జగ్జీవన్‌రాం చురుకైన పాత్ర పోషించారన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును అందుకోవడం విశేషమని చెప్పారు. ఆయన స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ఎస్ శ్రీనివాస్, జి చంద్రమోహన్, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఎస్బిఐ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు సురేష్, మురళి, మల్లేశం, జానిమియాతోపాటుగా పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు




శంకరపట్నం, ఏప్రిల్ 5 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలం కేంద్రంతో పాటు మండలంలోని పల్లె పల్లెన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం తో పాటు ఎంపీడీవో కార్యాలయం, కన్నాపూర్,కొత్తగట్టు, కల్వల, మొలంగూర్, తాడికల్, చింతగుట్ట, ఆముదాలపల్లి తదితర గ్రామాల్లో జయంతి వేడుకలు నిర్వహించి, జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి ఉమ్మెత్తల సరోజన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త సమాజ స్థాపనకు నిరంతరం కృషి చేసిన కృషీవలుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమలలో తహసిల్దార్ గూడూరు శ్రీనివాస్ రావు, ఎంపీడీవో కాజా బషీరుద్దీన్, ఆర్ఐ లక్ష్మారెడ్డి, వైస్ ఎంపిపి పులి కోట రమేష్, సర్పంచులు కాటం వెంకటరమణారెడ్డి, కొండ్ర రాజయ్య, మొకిరాల కిషన్ రావు , దాసరపు భద్రయ్య, కీసర సుజాత సంపత్. బత్తుల మానస ,ఎంపీటీసీ లు మోతే భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి, బొజ్జ కవిత కోటిలింగం, బుద్ధార్తి వరలక్ష్మి సంపత్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, కొత్తగట్టు దేవాలయ కమిటీ చైర్మన్ రాగి మలహలరావు, ఉమ్మెత్తల సతీష్, బండారి తిరుపతి, బొజ్జ రవి, మెరుగు శ్రీనివాస్ ,గొట్టి అర్జున్, సముద్రాల సంపత్, బొజ్జ సుధాకర్ , ఆరేపల్లి ఓదెలు,గరిగే ప్రభాకర్, మహేష్, మహేందర్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగుల వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్

### ఎంపిపి వినీత



చిగురుమామిడి, మార్చి 5 (మనంన్యూస్)ః అట్టడుగుల వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ పీడిత, అట్టడుగు వర్గాల శ్రేయస్సు కోసం బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, ఎంపీడీవో నరసయ్య, నాయకులు బెజ్జంకి లక్ష్మణ్, ముక్కెర సదానందం, మాశం సదికుమార్, సర్వర్ పాషా, వేల్పుల లింగమూర్తి, బెజ్జంకి అశోక్, పెనుకుల సదానందం, కాశరాజు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన జిల్లా ఎస్పి భాస్కర్



జగిత్యాల,ఏప్రిల్05(మనం న్యూస్) ః దివంగత మాజి ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని బుధవారం జగిత్యాల పట్టణంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పి ఎగ్గడి భాస్కర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్రం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత జగ్జీవన్ రామ్ అని, ఆయన దేశానికి చేసిన సేవలను మరొకసారి స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు అందరు క్రుషి చేయాలని ఎస్పీ కోరారు. ఏఆర్ అధనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది నివాలులర్పించారు.

## మాజి ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు మృతి రాష్ట్రానికి తీరని లోటు

మెట్‌పల్లి, ఏప్రిల్ 05(మనం న్యూస్) ః మాజి ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు మ్రుతి కోరుట్ల నియోజకవర్గంతో పాటు రాష్ట్రానికి తీరని లోటని పట్టణ ప్రజలు భావోద్వేగంతో అంటున్నారు. బుధవారం మాజి ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు మరణ వార్త తెలవగానే పట్టణంతో పాటు నియోజకవర్గ ప్రజలు భాధలో మునిగిపోయారు. ఆయన మ్రుతి పట్ల పలువురు పట్టణ వాసులు మాట్లాడుతూ చిన్న పిల్లవాని నుండి పండు ముసలి వరకు అందరిని పేరుతో పిలిచి వరసలతో మాట్లాడుతూ వారి సమస్యలు ఆయన సమస్యలుగా భావించే తత్వమే అధికారులతో గాని, డాక్టర్లతో గాని, నాయకులతో గాని మాట్లాడి పరిష్కరించేవాడని ఇలాంటి ఓ మంచి నాయకున్ని కోల్పోవడం భాధాకరమన్నారు. ఏలోకాన ఉన్న ఆయన ఆత్మ శాంతించాలని భగవంతుని వేడుకున్నారు.

### బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు అరెస్ట్‌కు నిరసనగా

## సీఎం దిష్టి బొమ్మ దహనం



మెట్‌పల్లి,ఏప్రిల్05(మనం న్యూస్) ః బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్ ను నిరసిస్తూ బుధవారం బిజేవైయం పట్టణ కార్యదర్శి కలిగోటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రీయ విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా కోరుట్ల నియోజవకవర్గ నాయకురాలు జేఎస్ సునీత వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజేపి చాప కింద నీరుల రాష్ట్ర మంత్రుల వ్యాపిస్తుందని ఓర్వలేకనే బిజేపి అధ్యక్షుని అరెస్ట్ చేయించారని అన్నారు. ఈ అరెస్ట్ ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శనం అన్నారు. పదవ తరగతి పరిక్షలు నిర్వహించలేని చేతకాని ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదన్నారు.

ఈకార్యక్రమంలో బిజేవైయం మండల అధ్యక్షుడు పీసు రాజేంధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, చంద్రశేఖర్, వెంకట్, యాదగిరి బాబు, తిరుమల్, గుండవేని శేఖర్, యామ వినోద్, నిఖిల్, శివ, మంచాల శివ, గడ్డం సాయిరెడ్డి, శేఖర్, ప్రమోద్, మహేష్, శేషు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గొప్పనాయకుడు బాబు జగ్జీవన్‌రామ్



వీణవంక-ఏప్రిల్ 05 (మనం న్యూస్) : స్వాతంత్రసమర యోధుడు, సంఘసంస్కర్త,మాజీ కేంద్ర మంత్రి బాబు జగ్జీవన్‌రామ్ భరతజాతికి చేసిన సేవలు మరువలేనివని,వ్యవసాయమంత్రిగా హరితవిప్లవాన్ని దేశంలో ప్రవేశపెట్టి ఆహార కొరతను తీర్చిన మహనీయుడని జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఘన్ముక్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాడిచెర్ల కొమురయ్య, కారోబారు శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యంకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



వీణవంక-ఏప్రిల్ 05 (మనం న్యూస్) : రైతులు పండించిన వరి పంట చేతికివచ్చిందని, రాష్ట్రప్రభుత్వం వెంటనే వరిధాన్యం కొ నుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండి. సాహెబ్ హుస్సేన్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 20శాతం మేరకు పొలాలు కోసి ధాన్యం ఆర బోసి ప్రభుత్వం ఏర్పాటు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రా ల్లో ధాన్యం విక్రయించేందుకు రైతులుఎదురు చూస్తున్నారని అన్నా రు. 80శాతం మేరకు పొలాలు త్వరలో కోయనున్నారని రైతుల శ్రేయస్సును, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేలా జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలను జారీ చేయాలని అన్నారు. గతంలో మాదిరిగా గన్నీసంచుల కొరతలేకుండా చూడాలని, ధాన్యం విక్ర యించుకున్న రైతులకు వారికి నిర్ధేశించిన గడువులోగా డబ్బులు చెల్లించాలని, తేమ,తరుగు పేరుతో గతంలో క్వింటాల్ ఒక్కొంటికి అధికమొత్తంలో కోత విధించి రైతులను ఇబ్బందులకుగురి చేశారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు.

## ప్రశ్నాపత్రాల లీకేజి బిజెపి కుట్ర రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్



హుజురాబాద్ టౌన్, ఏప్రిల్ 5 (మనం న్యూస్)ః రాష్ట్రంలో పరీక్షా పత్రాల లీకేజి వ్యవహారం బిజెపి కుట్రపూరిత రాజకీయాల్లో భాగమేనని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆరోపించారు. పరీక్షా పత్రాల లీకేజికి పాల్పడుతూ ఆందోళనకర పరిస్థితులకు కారణమైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను విచారించి తక్షణమే జైలుకు పంపాలన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో పరీక్షలు రాస్తున్న విద్యార్థులను అయోమయానికి గురిచేసేలా కుతంత్రాలు చేస్తున్న బిజెపి నీచ రాజకీయాలను ప్రతీ ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ వ్యవహారంలో పాలుపంచుకున్న వాళ్ళందరినీ విచారణ చేసి జైలుకు పంపాలన్నారు. తమ స్వార్ధ రాజకీయాల కోసం అమాయకులైన విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్న బిజెపి నాయకులను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. పేపర్ లీకుల పేరుతో రాష్ట్రంలో అలజడి సృష్టించి తద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని బిజెపి కుట్రలు పన్నిందని శ్రీనివాస్ ఆరోపించారు.

# జిల్లా టిడిపి కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు



కరీంనగర్, ఏప్రిల్ 5 (మనం న్యూస్): మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 116వ జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు వంచ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రాం చిత్రపటానికి ఆయనతోపాటు పలువురు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రాం ఒక వ్యక్తి కాదని, రాజకీయ, సామాజిక శక్తి అని కొనియాడారు. రాజ్యాంగ రూపకల్పనలో రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా జగ్జీవన్ రాం కీలక భూమిక పోషించారన్నారు. 1952 నుంచి 1986 వరకు 40 సంవత్సరాలపాటు పార్లమెంట్ సభ్యుగా కొనసాగి అరుదైన గౌరవాన్ని జగ్జీవన్ రాం సొంతం చేసుకున్నారన్నారు. పార్లమెంట్ సభ్యునిగా, కేంద్ర మంత్రిగా ఆయన దళితుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడారని శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, మానకొండూర్, చొప్పదండి నియోజకవర్గాల కో-ఆర్డినేటర్లు కళ్యాడపు ఆగయ్య, ఎడ్ల వెంకటయ్య, జంగం అంజయ్య, పార్టీ నాయకులు దామెర సత్యం, సాయిల్ల రాజమల్లయ్య, సందబోయిన రాజేశం, హయగ్రీవచారి, రొడ్డ శ్రీనివాస్, రొడ్డ శ్రీధర్, తాటికొండ శేఖర్, అవుదుర్తి విజయ్ కుమార్, బోలుమల్ల సదానందం, వేముల రాజేశం, ఎలిమిల్లి కిషన్, ఆకుల కాంతయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, మేకల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో.. ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



కొత్తపల్లి, ఏప్రిల్ 5 (మనం న్యూస్): దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను కొత్తపల్లి మున్సిపాలిటి కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం రుద్రరాజు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు దేశంలో సామాజిక న్యాయసాధనకు కృషిచేసిన మహనీయులన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావానికి విశేష సేవలు అందించిన ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణు మాధవ్, కౌన్సిలర్లు జేరిపోతుల మొండయ్య, మానుపాటి వేణుగోపాల్, గండు రాంబాబు, చింతల సత్యనారాయణ రెడ్డి, కో-ఆప్షన్ నెంబర్ ఫక్రుద్దీన్, సి.హెచ్ ప్రభాకర్, నాయకులు జేరిపోతుల శ్రీకాంత్, గుండాల రమేష్, వేముల శేఖర్, ఎస్కే.బాబా తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా జగ్గీవన్‌రాం జయంతి వేడుకలు



కొత్తపల్లి, ఏప్రిల్ 5 (మనం న్యూస్): దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపప్రధానిగా విశిష్ఠ సేవలందించిన జగ్జీవన్‌రాం దేశానికి చేసిన సేవలు ఎంతో ప్రాముఖ్యమైనవన్నారు. ప్రత్యేకంగా బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికై తీవ్రంగా కృషి చేశారని చెప్పారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం అన్నివిధాలా కృషి చేసిన మహానీయుడు జగ్జీవన్ రాం అని కొనియాడారు. నేటి యువత జగ్జీవన్‌రాం పరిపాలనా దక్షతను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి విరాళం



జమ్మికుంట రూరల్, ఏప్రిల్ 5 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మాచనపల్లి శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణం కోసం రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి సముద్రాల కొమురయ్య బుధవారం 21 వేల రూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బొజ్జం తిరుపతిరెడ్డి, పర్లపల్లి రమేష్, పర్లపల్లి బిక్షపతి, ఉమ్మడి సుదర్శన్,పర్లపల్లి శ్రీనివాస్, అప్పని రాజు,పర్లపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించాలి

### బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ రవిగౌడ్



రాజన్న సిరిసిల్ల, ఎప్రిల్ 5, (మనం న్యూస్): విద్యార్థుల వసతి గృహాలకు తక్షణమే పక్కా భవనాలు నిర్మించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం బిసి విద్యార్థి సంఘం సిరిసిల్ల డివిజన్ ఇంచార్జి ఇల్లందుల ప్రకాష్ అధ్వర్యంలో బిసి సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వెనకబడిన తరగతుల బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవిగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టళ్లకు పక్కా భవనాలు లేక తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని, సరైన బాత్రూంలు, హాల్‌లు లేక తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారన్నారు. విద్యార్థులతోని తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైందని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలన్నారు. హాస్టల్ లలో ఇంచార్జ్ వార్డెన్ లు వుండడం వల్ల మెను ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్టల్ లకి పక్కా భవనాలు నిర్మించాలని, అదే విధంగా అన్ని హాస్టల్ లో వున్న వార్డెన్ పోస్టు లను భర్తి చెయ్యాలని, లేని యెడల బిసి విద్యార్థి సంఘం అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం సిరిసిల్ల డివిజన్ ఇంచార్జ్ ఇల్లందుల ప్రకాష్, నాయకులు తరుణ్, రాహుల్, పవన్, విజయ్, వినాయక్, కార్తీక్, మణికంఠ, మనోజ్, పవన్ రాజ్, లోకేష్, సాయిప్రీతం పాల్గొన్నారు.

## అవినీతి బయటపడుతుందనే అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం లేదు

### మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు ముస్తఫా



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 5 (మనం న్యూస్): సిరిసిల్ల మజీద్ కమిటీలో చోటుచేసుకున్న అవినీతి బయటపడుతుందనే భయంతోనే అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం లేదని మజీద్ కమిటి మాజీ అధ్యక్షులు ముస్తఫా ఆరోపించారు. బుధవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై నమ్మకం లేదని, సొంత పార్టీ నేతలే మంత్రి కెటిఆర్‌కు విరుద్ధంగా, ఇష్టానుసారంగా ప్రభుత్వ నిధులతో మంజూరు చేసి నిర్మించి ఇచ్చే ముస్లిం షాది ఖానాకు, పట్టణ ప్రజలు చందాలు, వివిధ రూపంలో వచ్చిన డబ్బులను నిర్మాణంలో వాడటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఫిబ్రవరి 2022లో మంత్రి కేటీఆర్ 45 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి టెండర్ వేసినప్పటికీ, పనులు ఆపకుండా మజీద్ కమిటీ డబ్బులను ఖర్చు చేశారంటే, సొంత పార్టీలోనే ఉంటూ మంత్రి కేటీఆర్ మీద కానీ, ప్రభుత్వ మీద వీరికి నమ్మకం లేదా అని ప్రశ్నించారు. 17 లక్షల రూపాయలు నిరుపేద ముస్లింల వివాహాలకు వెచ్చించామని చెబుతున్న సభ్యులు, మరి గత 15 నుండి 20 సంవత్సరాల నుండి షాది ఖానా నిర్మాణంలో ఉన్నప్పటికీ అప్పుడు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. అంతేకాకుండా 17 లక్షల రూపాయలను ముస్లిం షాదీ ఖానాలో వెచ్చించిన మాట నిజమే అయితే షాదీ ఖానాను నిర్మించిన కాంట్రాక్టర్ తో ఒప్పించాలని డిమాండ్ చేశారు. తమ కుంభకోణాలు బయట పడతాయనే ఏకైక ఆలోచనతోనే మజీద్ కమిటీ అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించడం లేదని, ఒక పేరుతో నామినేషన్ వేసి మరో పేరుతో పోటీలో నిలబడి ఓడిపోయిన అభ్యర్థి కాకుండా, పోటీలో పాల్గొనని వారే ఎక్కువగా అధికారం చలాయిస్తున్నారని ముస్తఫా వ్యాఖ్యానించారు. తప్పుడు సర్టిఫికెట్ జతపరిచారని ప్రతిసారి చెబుతున్న ఎలక్షన్ అధికారికి పోటీదారుడు నామినేషన్ వేసినప్పుడు ఆ వ్యక్తి పత్రాలను ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించారు. తప్పుడు దృవపత్రమని నిర్ధారించేది ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ న్యాయస్థానమని, న్యాయస్థానం ద్వారానే ఏదైనా విషయం నిర్ణయంలోకి రావాలి కానీ ఎలక్షన్ అధికారికి ఎలాంటి అధికారం లేదన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించిన కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ఏప్రిల్ 5 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం 13వ వార్డుకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లిన ఆయన వారికి శాలువాలు కప్పి, చెక్కులను అందించారు. అనంతరం కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎం కెసిఆర్ తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటున్నారన్నారు. ఆడబిడ్డలకు మేనమామగా పేదింటి బిడ్డల వివాహానికి లక్షా 116 రూపాయలు అందిస్తూ కెసిఆర్ అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, శ్రీపతి నరేష్ గౌడ్, దేశిని రాధా సదానందం, గాజుల భాస్కర్, ఆర్ఐ సంతోష్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

**- నివాళ్లు అర్పించిన పొన్నం ప్రభాకర్, అంజన్‌కుమార్ యాదవ్**

**- జగ్జీవన్ విగ్రహానికి పూలమాల వేసేందుకు వెళ్లిన మాజీ ఎంపిలను అడ్డుకున్న పోలీసులు**

**- బిఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల తోపులాట**

**- నిర్ణీత సమయంలో కార్యక్రమం జరపలేదని కాంగ్రెస్ నిరసన**

కరీంనగర్, ఏప్రిల్ 5 (మనం న్యూస్): మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్ర మానికి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్, ఏఐసీసీ సభ్యులు మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అంజన్ కుమార్ యాదవ్, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాలకే కాకుండా అన్ని వర్గాల శ్రేయస్సు కోసం ఎంతో పాటుపడ్డారన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ క్యాబినెట్లో పని చేసి అందరి మన్నలను పొందారన్నారు. ఆయన కుమార్తె స్పీకర్ మీరా కుమారి నేతృత్వంలోనే తెలంగాణ బిల్ పాస్ అయిందని గుర్తు చేశారు.

: జగ్జీవన్ రాం విగ్రహం సాక్షిగా బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల తోపులాట: నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అంజన్ కుమార్ యాదవ్, పొన్నం ప్రభాకర్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు విగ్రహానికి పూల దండలు వేయడానికి వెళ్ళగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ విషయాన్ని ప్రశ్నిస్తే ప్రొటో కాల్ ప్రకారం కలెక్టర్, మంత్రి పూల దండలు వేసిన తర్వాతనే మిగతావారు వేయాలని పోలీసులు దురుసుగా సమాధానం ఇవ్వడంతో కాంగ్రెస్ నాయకులు జగ్జీవన్ రామ్ జయంతి అధికార పార్టీ, ప్రభుత్వం ఉదయం 9:30 కు ప్రారంభిస్తామని చెప్పి 11:30 వరకు కలెక్టర్, మంత్రి రాకపోవడం సరైంది కాదన్నారు. ఈ ఘటన చట్టరీత్యా నేరమని బాబు జగ్జీవన్ రామ్‌ను అవమానపరచడమేనన్నారు. కాంగ్రెస్ నాయకులు అసహనం చెంది విగ్రహానికి పూలమాలలు వేశారు. దీంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల వైపు దూసుకు రావడంతో ఇరువురి మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్




కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కర్రసత్య ప్రసన్న రెడ్డి ,చర్ల పద్మ, పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, వెన్న రాజ మల్లయ్య, మడుపు మోహన్, నాగి శేఖర్, మల్యాల సుజిత్ కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి ,కల్వల రామ్ చందర్ ,విక్టర్, కాడే శంకర్ ,జీడి రమేష్ ,దండి రవీందర్, వంగల విద్యాసాగర్ ,రామిడి రాజిరెడ్డి ,పోరండ్ల రమేష్, షాహిన్షా, షబానా మహమ్మద్, సత్యనారాయణ రెడ్డి, యనమల మంజుల, నాగుల సతీష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, నదీమ్ ,ఆశిక్ పాషా ,ఎస్ డి అజ్మత్ ,ముక్క భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి

కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 5 (మనం న్యూస్): జిల్లా కేంద్రం లోని ఉస్మానియా మజీద్ ప్రాంతంలో విజ్ఞాన్ సోషల్ యాక్టివిటీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవ లక్ష్మి సూచించారు. సొసైటీ కన్వీనర్ నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ద్వారా మహిళలకు కుట్లు, అల్లికలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీని ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడడానికి మంచి అవకాశమని, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తోన్న విజ్ఞాన్ సొసైటీని అభినందించారు. సొసైటీ కన్వీనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మహిళల అభివృద్ధి కోసం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలు కుట్లు అల్లికల్లో నిష్ణాతులను చేయడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గణపతి, రాకేష్, అజీమ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోన్న బిజెపి ప్రభుత్వం

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

చిగురుమామిడి, ఏప్రిల్ 5 (మనం న్యూస్): కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేట్ పరం చేస్తూ, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతోందన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలోని సిపిఐ కార్యాలయం అనభేరి ప్రభాకర్‌రావు భవన్‌లో పార్టీ గ్రామ శాఖ సర్వసభ్య సమావేశం శాఖ మాజీ కార్యదర్శి తమ్మిశెట్టి రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ, అంబానీలతో పాటు ప్రైవేట్ పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు అప్పగించడమే మోడీ పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. లక్షల కోట్ల సంపదను ధారాదత్తం చేయడమే కాకుండా దేశవ్యాప్తంగా అనేక బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను మాఫి చేస్తూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఆదానీ స్టాక్స్ వ్యవహారం పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగానికి, దేశ సమైక్యతకు, సమగ్రతకు, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు, ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసానికి బిజెపి ప్రభుత్వం తలపెడుతున్న ముప్పును నివారించాల్సిన అవసరముందన్నారు. ఈ నేపధ్యంలోనే కేంద్రంలో బిజెపిని తిరిగి అధికారంలోకి రాకుండా చేసేందుకు సిపిఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఈ నెల14వ తేదీ నుండి బిజెపి కో హఠావో దేశ్ కో బచావో అనే నినాదంతో ఇంటింటికి సిపిఐ పేరిట ప్రజల్లోకి వెళ్లనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అపరిష్క



ృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం కొనసాగనుందని స్పష్టం చేశారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలని, పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని,ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని, డీఎస్సి క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, రేషన్ కార్డులు, అన్ని రకాల పెన్షన్స్ ఇవ్వాలని, రైతులకు రుణాలు మాఫీ చేసి, కొత్త రుణాలు ఇవ్వాలని, పంటల బీమా పథకం ప్రవేశపెట్టాలనే అనేక డిమాండ్లతో యాత్ర కొనసాగుతుందని చాడ వివరించారు. రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసి రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని అందుకు సిపిఐ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్, పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి, రేకొండ గ్రామ శాఖ కార్యదర్శి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బోయిని పటేల్, మాజీ ఎంపిటిసి సభ్యులు పరకాల కొండయ్య, నాయకులు మండల కొమురయ్య, విలాసాగరం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

హుజురాబాద్, ఏప్రిల్ 5 (మనం న్యూస్): భారతమాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను హుజురాబాద్ లోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఇల్లందుల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన జగ్జీవన్ రామ్ విగ్రహ దాత వర్ధినేని రవీందర్ రావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల హక్కుల కోసం అనేక చట్టాలను రూపొందించారని, ఆ మహనీయునికి విగ్రహాన్ని అందించటం అదృష్టంగా భావిస్తునట్లు చెప్పారు. విశిష్ట అతిథిగా హాజరైన హుజురాబాద్ ఆర్డిఓ హరిసింగ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ వివక్షను ఎదుర్కొని, పేదరికం అనుభవించి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించారని, పార్లమెంటులో 50 సంవత్సరాలు సుదీర్ఘకాలంగా సభ్యుడిగా వివిధ కేంద్రమంత్రి పదవులను అలంకరించి ఉప ప్రధాని స్థాయికి చేరుకున్న మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జయంతి కమిటీ నాయకులు వేల్పుల రత్నం, డాక్టర్ జైద ప్రకాష్ , డాక్టర్ తొగరు విద్యాసాగర్ , అడ్వకేట్ భాను కిరణ్, ఎర్రోళ్ల సత్తయ్య , డాక్టర్ తడికమళ్ళ శేఖర్, కనకం వెంకటస్వామి, ఎర్ర శ్రీధర్ ,బుర్ర కుమార్, ఎర్ర బోజ్జు నారాయణ, ఖాలీద్ హుస్సేన్, కొలిపాక సమ్మయ్య ఎడ్ల విజయ్ కుమార్ , పాక సతీష్ , ఆదేపు సురేందర్ ,ఎర్ర రాజు, మేకల మల్లేష్, బొడ్డు ఐలయ్య , బొరగాల రాజయ్య , బొరగాల సారయ్య ,అంబాల రవీందర్ , వేల్పుల ప్రభాకర్, మట్టేడ ప్రకాష్, మేకల రవీందర్, రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, మొలుగూరి కొమరయ్య, దాట్ల ప్రభాకర్, పోచంపల్లి సహదేవ్ ,ఎర్ర రాజకుమార్ ,మాడుగుల ప్రవీణ్ కుమార్, దేవునూరి రవీందర్ తదితరులు



పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్ జీవితం అందరికీ ఆదర్శం

## కలెక్టర్ హేమంత్ సహదేవరావు



కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 5 (మనం న్యూస్): స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్ పాయి, ఎస్పి సురేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్ శాసనసభ్యులు ఆత్రం సక్కు, కోనేరు కోనప్పలతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. భారత రాజ్యాంగ సభ సభ్యునిగా, 1977 నుండి 1979 వరకు ఉప ప్రధాన మంత్రిగా, పార్లమెంటేరియన్ గా ఆయన పనిచేశారని గుర్తు చేశారు. ఆయన చెప్పిన మార్గం ఆచరణ నీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు అరిగెల నాగేశ్వరరావు, ఎంపిపి మల్లికార్జున్, గ్రంధాలయ సంస్థ చైర్మన్, వివిధ సంఘాల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పద్మజ సంతాన సాఫల్య కేంద్రాన్ని మూసివేయాలి

### ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్



కరీంనగర్, ఏప్రిల్ 5 (మనం న్యూస్): ప్రజల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ వారికి సరైన చికిత్సనందించకుండా ఇబ్బందులకు గురి చేస్తోన్న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మజా సంతాన సాఫల్య కేంద్రాన్ని తక్షణమే మూసివేయించాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. ఐవిఎఫ్ పరీక్షల పేరిట లక్షల రూపాయలు వసూలు చేస్తూ సరైన చికిత్సనందించకపోవడంతో పలువురు తీవ్ర ఆవేదనకు గురవతున్నారన్నారు. ఉషశ్రీ, సురేష్ అనే దంపతులు బుధవారం ఆస్పత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వద్దకు వెళ్లిన శేఖర్ వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉషశ్రీ, సురేష్ దంపతులకు ప్రెగ్నెన్సీ కన్ఫర్మ్ చేస్తామని నమ్మబలికిన ఆస్పత్రి నిర్వాహకులు మూడు లక్షల రూపాయలకు పైగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. వారు పరీక్షలు నిర్వహించి, చికిత్సనందించినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని, ఈ విషయాన్ని సంబంధిత డాక్టర్‌ను అడిగితే మరో టెస్టు కోసం 25 వేల రూపాయలు వసూలు చేశారని తెలిపారు. దీంతో బాధితులు సదరు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టగా, దాన్ని కవరే జి చేయడానికి వెళ్లిన మీడియా సిబ్బందిని ఆస్పత్రి నిర్వాహకులు బెదిరింపులకు పాల్పడ్డారని శేఖర్ ఆరోపించారు. మీడియా ప్రతినిధుల కెమెరాలు, సెల్ ఫోన్‌లను లాక్కునేందుకు యత్నించారని, హాస్పిటల్ నిర్వాహకులు వినయ్ భాస్కర్ తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. తనతో పాటు మీడియా ప్రతినిధుల అంతు చూస్తానని బెదిరింపులకు గురి చేశారని ఆరోపించారు. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి బాధితులకు న్యాయం చేయడంతో పాటు ఇలాంటి ఆస్పత్రుల పట్ల కఠినంగా వ్యవహరించాలని శేఖర్ డిమాండ్ చేశార్ను.

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



ఇల్లంతకుంట, ఏప్రిల్ 5 (మనం న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్‌ను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కో-కన్వీనర్ బత్తిని స్వామి, మండల ప్రధాన కార్యదర్శి వజ్జేపెల్లి శ్రీకాంత్, పట్టణ శాఖ అధ్యక్షుడు తిప్పారపు శ్రవణ్, నాయకులు దేశెట్టి శ్రీనివాస్, పొన్నం కృష్ణ, బద్దం ఎల్లారెడ్డి, కొత్తపల్లి ముత్తక్క, సింగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, మణిదీప్, అంతటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నాతనియల్, కార్పొరేటర్లు గంట కళ్యాణి, కంసాల శ్రీనివాస్, సముద్రాల అజయ్, మేడి మహేష్, కొరివి వేణుగోపాల్, గంటల రేణుక, జి. ఆనంద్, కొండ్రా స్వరూప, గజ్జెల ఆనంద రావు, మేడి అంజయ్య, పూసల సంపత్, కల్లెపల్లి శంకర్, దళిత నాయకులు వెంకటమల్లయ్య, బి.శివయ్య ఇతర సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ హియరింగ్‌లో ఐదు గ్రామాలభివృద్ధికి రూ.3.82 కోట్లు

### ఓసీపీ-1 లో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట

### ఆర్జీ-3 జీఎం తన్నీరు. వెంకటేశ్వర్‌రావు



రామగిరి,ఏప్రిల్ 05 మనం న్యూస్ : ఆర్జీ-3 డివిజన్ సింగరేణి ప్రభావిత గ్రామమైన రత్నాపూర్-రాంనగర్ మధ్య సిమెంట్ రోడ్డు నిర్మాణంకు రూ.62 లక్షల నిధులు మంజూరయ్యామని ఆర్జీ-3 జీఎం తన్నీరు వెంకటేశ్వర్‌రావు (టీవి రావు) అన్నారు. బుధవారం రత్నాపూర్-రాంనగర్ మధ్య సిమెంట్ రోడ్డు పనులను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల. రాధాకృష్ణ,టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డితో కల్సి ఆర్జీ-3 జీఎం తన్నీరు. వెంకటేశ్వర్ రావు పనులను ప్రారంభించారు.ఓసీపీ-1 విస్తరణ ప్రాజెక్ట్ లో భాగంగా పర్యావరణ కొరకు 25.03.2021 రోజున పబ్లిక్ హియరింగ్ జరిగిందని తెలిపారు. రత్నాపూర్,పన్నూరు, నాగేపల్లి,జూలపల్లి, ముల్కలపల్లి గ్రామాలలో అభివృద్ధి రూ.3.82 కోట్ల నిధులు కేటాయించారన్నారు. రేమిడేషన్ పథకం కింద ప్రభావిత గ్రామాలభివృద్ధిలో భాగంగా రత్నాపూర్-రాంనగర్ మధ్య సిమెంట్ రోడ్డు నిర్మాణంకు రూ.62.32 లక్షలు,జూలపల్లి-మల్లన్న దేవాలయం మధ్య సిమెంటు రోడ్డు నిర్మాణం కు రూ.50 లక్షల నిధులు,ముల్కలపల్లి లో బస్ షెల్టర్ నిర్మాణంకు రూ.2 లక్షలు,జూలపల్లిలో రెండు బోరింగ్‌లకు రూ.1.60 లక్షలు,ముల్కలపల్లి బొక్కల వాగుపై 2 చెక్ డ్యాంల నిర్మాణంకు రూ.30 లక్షలు,పన్నూరులో 2 టాయిలెట్స్‌లకు,ఐదు గ్రామాలలో డ్రైన్‌ల నిర్మాణంకు రూ.34.40 లక్షలు,ఇంకుడు గుంతల నిర్మాణంకు రూ.8.25 లక్షల నిధులు కేటాయించారని జీఎం టీవీరావు తెలిపార. ఐదు గ్రామాలలో 3 వేల మొక్కలు,ఓసిపి-1 లో 15 వందల మొక్కలు,ఓసీపీ-1 ప్రాంతంలో 5 వేల భారీగా పెరిగిన మొక్కలను నాటాలనీ రూ.72 లక్షల నిధులు మంజూరు చేశారు. ఐదు గ్రామాలలో 80 సోలార్ ల్యాంప్‌లు(30 మెగావాట్స్) ఏర్పాటుకు రూ.22 లక్షల నిధులు కేటాయించారు. అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ఆ గ్రామాలలో స్కిల్ డెవలప్మెంట్ సుమారు 6 లక్షల శాంక్షన్ అయ్యాయని తెలిపారు. ముఖ్యంగా ఓసీపీ-1 సీహెచ్ పి,సైలో ప్రాంతంలో బొగ్గు రవాణా సమయంలో వెలువడుతున్న కాలుష్యం నివారణకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు మత్స్యగిరి నరేందర్,ఎస్ఓటూ జీఎంలు డీ.బైధ్య,గుంజపడుగు రఘుపతి,ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ కొలగూర కిషన్,సివిల్ ఎస్ఈ పీవీఎన్ పద్మరాజు,డీవైపీఎం కావూరి మారుతి,సీనియర్ పీవో వడ్లకొండ సునీల్, డీవైఎస్ఈ రామకృష్ణ,ఆర్జీ-3 ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య,బ్రాంచ్ సెక్రటరీ జక్కుల దామోదర్ రావు,మండల రైతు సమన్వయ అధ్యక్షుడు మ్యాదరవేన కుమార్,వార్డ్ సభ్యులు కొవ్వూరి సురేష్, బొంగురాల రవి,బొడ పద్మ,ఉనుగొండ మధుకర్,వేగోలపు మల్లయ్య,బిఆర్ఎస్ అధ్యక్షుడు బాధ్రపు ప్రశాంత్ రావు,మన్నాల రాహుల్,బాధ్రపు కృష్ణ,జక్కుల ఆశాలు,సందవేన కుమార్, కొండం శ్రీనివాస్,తోగరు అనిల్,బందేల అనిల్,తోగరు అఖిల్ ,బాధ్రపు రంగయ్య,కేశవేన మల్లేష్,కుంట చక్రి,బేజ్జాల బానయ్య, బొగే సతీష్,గుడ్ల రమేష్,కేక్కర్ల రాములు,గుండ రాధయ్య, కనేవన కుమార్,నూనె రవిచంద్ర,పేగడ పూర్ణచందర్,కాంట్రాక్టర్ కృష్ణ,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

### బిజెపి నాయకుల అరెస్టు



శంకరపట్నం, ఏప్రిల్ 5 (మనం న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అరెస్టును నిరసిస్తూ శంకరపట్నం మండలం కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేయగా, పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంతం రాజిరెడ్డి, జనరల్ సెక్రెటరీ దాసరపు నరేందర్, మండల ఉపాధ్యక్షులు పెసర వీర అర్జున్, సుధగోని శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గౌరవేని శ్రీనివాస్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు బిజిలి సారయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ చుక్కల శ్రీకాంత్, కిసాన్ మోర్చా మండల జనరల్ సెక్రెటరీ రమణారెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు నూనె కొండల్ రెడ్డి, బొజ్జ సాయి ప్రకాష్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, శివరెడ్డి, అరవింద్, సాయి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు



జమ్మికుంట, ఏప్రిల్ 5 (మనం న్యూస్): దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రాం జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా జమ్మికుంట జడ్పీటిసి సభ్యులు శ్రీరామ్‌శ్యామ్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ తొలి ఉప ప్రధానిగా, దళిత సామాజిక వర్గాల కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కేంద్ర వ్యవసాయ శాఖమంత్రిగా పనిచేసిన ఆయన భారతదేశంలో హరిత విప్లవానికి నాంది పలికిన మహనీయుడిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. సమాజంలో అంటరానితనం నిర్మూలన కేవలం చదువు మాత్రమే నిర్మూలిస్తుందని గట్టిగా వాదించిన వ్యక్తి జగ్జీవన్‌రాం అన్నారు. దేశ మొట్టమొదటికార్మిక శాఖ మంత్రిగా పనిచేసి కార్మికుల అభ్యుదయానికి పాటుపడిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైస మహేందర్, పోడేటి అనిల్, గురుకుంట్ల శ్రీకాంత్, గజ్జల క్రాంతి, కుమార్, శ్రీరామ్ రోహిత్ ప్రీతం, తదితరులు పాల్గొన్నారు.

# బండి అరెస్టుపై భగ్గుమన్న కమలనాథులు

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 5 (మనం న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌ను పోలీసులు అర్ధరాత్రి అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంతో పాటు ఉమ్మడి జిల్లాలోని రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లా కేంద్రాలతో పాటు ప్రధాన పట్టణాలు, మండల కేంద్రాల్లో బిజెపి శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. జిల్లాలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో సిఎం కెసిఆర్ దిష్టి బొమ్మలను దహనం చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు బండి సంజయ్ అక్రమ అరెస్టు నిదర్శనమన్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యుల అవినీతి, అక్రమాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని, ప్రశ్నించే గొంతుకలను పార్టీలను అణగదొక్కడానికి కేసీఆర్ ప్రభుత్వం నాడు బ్రిటిష్ వాళ్ళు, రజాకర్లు చూపిన మార్గాన్ని ఎంచుకున్నారని , వారి అడుగు జాడల్లోనే కేసీఆర్ ప్రభుత్వం నడుస్తు, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, పోలీసులను చెప్పు చేతుల్లో పెట్టుకొని అక్రమ అరెస్టులు దౌర్జన్యాలతో బిజెపిని భయపెట్టాలనుకోవడం మూర్ఖత్వం అన్నారు. రాష్ట్రంలో ప్రజాదరణ కోల్పోయిన కెసిఆర్ ప్రభుత్వానికి, ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిన బిజెపి భయం పట్టుకుందని, అందుకే బిజెపిపై ఇలాంటి దౌర్జన్యాలకు తెగబడుతుందని కృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో పేపర్ లీకుల సంఘటన తో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ట పూర్తిగా దిగజారిపోయిందన్నారు. అలాగే బిజెపి వ్యతిరేక కూటమికి తనను చైర్మన్ చేస్తే దేశవ్యాప్తంగా రాబోయే ఎన్నికల్లో పూర్తి ఖర్చుభరిస్తానని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ దేశంలోని అనేక పార్టీలకు ఆఫర్ చేసిన విషయం



చర్చనీయాంశంగా మారిందన్నారు. లీకేజీ ,ప్యాకేజీ అంశాలతో సతమతమవుతున్న కేసీఆర్ సర్కార్ ప్రజల దృష్టిని మరల్చడానికి నానా తంటాలు పడుతుందని , వీటిని ప్రశ్నిస్తున్న బిజెపిని ఎదుర్కోవడానికి అప్రజాస్వామ్యపద్ధతి, అక్రమ అరెస్టుల మార్గాన్ని ఎంచుకుందని ఆరోపించారు . అందులో భాగంగానే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ను అక్రమంగా అరెస్టు చేసినట్లు స్పష్టంగా కనబడుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అక్రమ అరెస్టుల ,దౌర్జన్యాల సంస్కృతి మంచిది కాదని , బిఆర్ఎస్ ప్రభుత్వానికి నియంతృత్వ, నియంత, జులుం పోకడ ధోరణి అలవాటు మార్చుకోవాలని, అక్రమంగా అరెస్టు చేసిన బండి సంజయ్‌ని బేషరతుగా విడుదల చేయాలని లేకపోతే బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి తీవ్ర ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కళ్లెం వాసుదేవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, జానపట్ల స్వామి ఎడమ సత్యనారాయణ రెడ్డి, ఊగిలే సుధాకర్, దుబాల శ్రీనివాస్, దురిశెట్టి సంపత్, జాడి బాల్రెడ్డి, బండారు గాయత్రి, బల్బీర్ సింగ్, జమాల్, ఉప్పు రామకృష్ణ, , ఆవుదుర్తి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి, పాదం శివరాజ్, తణుకు సాయి,మామిడి చైతన్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో బిజెపి కుట్ర



మొదటి పేజీ తరువాయి..

రాజకీయాలకు నిదర్శనమని. బీజేపీ గ్రూపుల నుండే ఎందుకు ఎక్కువగా సర్క్యులేట్ అయ్యాయని మంత్రి ప్రశ్నించారు. లీకేజీ ఘటనల్లో ప్రభుత్వానికి ఎక్కడా సంబంధం లేదన్న మంత్రి గత తొమ్మిదేళ్లుగా ఎలాంటి ఘటనలు లేవని గుర్తుచేసారు. తెలంగాణను మరో బీహార్‌గా చేయడానికి బండి సంజయ్‌తో పాటు బిజెపి నాయకులు కుట్రపన్నారని, బీహార్ సంస్కృతిని రాష్ట్రానికి తెస్తూ గుండాయిజాన్ని, రౌడీయిజాన్ని ఆ పార్టీ ప్రోత్సహిస్తుందని గంగుల ఆరోపించారు. ఈ నీచ కుట్రలతో బండి సంజయ్ కరీంనగర్ పరువుతీస్తున్నారన్నారు. అభివృద్ధిలో పోటీపడాలి కానీ, ఇలాంటి విష సంస్కృతిని తీసుకురావడం సమంజసమేనా అని బండిని ప్రశ్నించారు. బోరం ప్రశాంత్‌కు టీఆర్ఎస్ పార్టీల నేతలతో సంబందాలు ఉన్నాయని మాట్లాడుతున్న బీజేపీ నేతలు, మరి ప్రశ్నాపత్రాలను నిందితుడు కేవలం బండి సంజయ్‌కే ఎందుకు పంపారని ప్రశ్నించారు. బండి సంజయ్ సూచనల మేరకే ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం నడిచిందని గంగుల ఆరోపించారు. ఈ సమావేశంలో కరీంనగర్ మేయర్ సునీల్ రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, దిండిగాల మహేష్, యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

### ఆర్జీ-3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం

రామగిరి,ఏప్రిల్ 05 మనం న్యూస్ : గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఆర్జీ-3 టీబీజీకేఎస్ యూనియన్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య అన్నారు. సెంటినరీ కాలనీ టీబీజీకేస్ యూనియన్ కార్యాలయంలో మంగళవారం రాత్రి రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావును బ్రాంచ్ సెక్రటరీ జక్కుల దామోదర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్,జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సహకారంతో,సింగరేణి ప్రోద్భలంతో మౌలిక సదుపాయాల విభాగంలో రత్నాపూర్ గ్రామం జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఆర్జీ-3 బ్రాంచ్ సెక్రటరీ జక్కుల దామోదర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మానంలో నాయకులు పెర్కారి నాగేశ్వరరావు,పర్శ బక్కయ్య,దేవశ్రీనివాస్,కాంతాల కిషన్‌రెడ్డి, బత్తుల రమేష్,వేముల రవిశంకర్,దాసరి మల్లేష్,పూర్ణాకర్, ఎండి రహిముద్దిన్, శ్రీకాంత్‌రావు,సైండ్ల సత్యనారాయణ, ఆదిభట్ల ప్రతాప్‌రెడ్డి,ఎండి సిరాజ్,రేండ్ల సందీప్,సందేవనా కుమార్, జక్కుల రాజయ్య, తన్నీరు ప్రదీప్,పెగడ పూర్ణచందర్, సాంబ శివుడు,దుగ్యాల నరేష్,తోట రవి,సతీష్‌రెడ్డి, రవియాదవ్,నాగరాజ్,కిరణ్,మహేశ్వర్‌రెడ్డి,సదయ్య,శ్రీధర్,శ్రీనివాస్,కే.రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధుదే నీచమైన చరిత్ర

- శ్రీపాద కుటుంబం వల్లే మనం వెలుగులోకి వచ్చాం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సెగ్గం రాజేష్



మంథని,ఏప్రిల్ 05 మనం న్యూస్ : నీచమైన చరిత్ర కలిగిన పెద్దపలిల జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పదే పదే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును నీచమైన వాడు ఆనడం హేయమైన చర్య అని మంథని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సెగ్గం రాజేష్ అన్నారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత శ్రీపాదరావు వల్లనే పుట్ట మధు,తాము అందరం కూడా ఈ స్థాయిలో ఉన్నామని ఆయన గుర్తుచేశారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని మరిచి ఇష్టమున్నట్లు మాట్లాడడం అవివేకమని ఆయన ఈసందర్భంగా విమర్శించారు. మంథని చరిత్రలో 40 సంవత్సరాలలో అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని ఆయన గుర్తుచేశారు. పుట్ట మధు తన హయాంలో ఏ ఒక్కరికైనా ఇల్లు ఇప్పించాడా అని ఆయన ప్రశ్నించారు. పుట్ట మధుకు ప్రాణ దీక్ష పెట్టిన శ్రీపాదరావును కించపరుస్తూ మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. ఇకముందు శ్రీపాదరావును విమర్శిస్తే తన తండ్రి చరిత్ర గురించి చెప్పడం జరుగుతుందన్నారు. విద్యావంతుడైన శ్రీధర్ బాబు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశాడని అన్నారు. అనంతరం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్ల నాగరాజు మాట్లాడుతూ సూరయ్య పల్లె కూడలి వద్ద మంగళవారం ప్రతిష్టించిన కలవ్వుడి విగ్రహం ఈకార్యక్రమంలో సూర్య పల్లె గ్రామస్థులు ఎవరు పాల్గొనలేదని ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి శ్రీధర్‌బాబు ప్రయత్నించాడు అనడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు.శ్రీధర్ పిలుపునిస్తే సూరయ్య పల్లి గ్రామ పొలిమేరలో కూడా పుట్ట మధును గ్రామస్థులు రాణిచ్చేవారు కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి పేరవేనా లింగయ్యయాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంథని శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్,ఉపాధ్యక్షుడు ఆర్ల నారాయణ,మాజీ సర్పంచ్ మాసిరెడ్డి రాజిరెడ్డి,పార్టీ నాయకులు లైవ్ శెట్టి రాజు,ఇందారపు అనిల్,తదితరులు పాల్గొన్నారు.